# వాస్తవం
డిజిటల్ పత్రిక
ఆదివారం 29.03.2026
డెయిలీ. కామ్
ఉన్నది ఉన్నట్లుగా
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## పడిక్కల్ ఊచకోత..

ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి

9లో..



# నీతులు చెప్పడానికే?

## అటు వేమూరి..ఇటు బాబు..సేమ్ టూ సేమ్

ఏపీలో,తెలంగాణలో అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న మీడియాల్లో ఏవి పార్టీ మీడియాలు?ఏవి జర్నలిజం ముసుగేసుకున్నవి అని లెక్కతేల్చితే పార్టీ మీడియాలను వేళ్లమీద లెక్కించొచ్చు.ఇక పాత్రికేయ ముసుగేసుకుని మీడియా కార్యాలయాలను పార్టీ కార్యాలయాలుగా మార్చిన మీడియాల లిస్ట్ అంతా చంద్రబాబు గుప్పిట్లోనే ఉందనేది జగమెరిగిన సత్యం.మరి ఇలాంటి మీడియాలతో సమాజానికి ఏం మేలో బాబుగారే చెప్పాలి.బాబుగారి నోటి వెంట వచ్చిన ఈ నీతి వాఖ్యాలు నిజంగా అద్భుతం.కాకపోతే మీడియాలు నేరుగా ఓ పార్టీనో,రాజకీయ నేతనో నిర్వహిస్తే ప్రమాదం లేదు.ఎందుకంటే ఆ పార్టీ ఆధ్వర్యంలో నడిచే మీడియాలు ఇష్టమున్నవారు చదవుతారు..లేదంటే వదిలేస్తారు. అయితే నిష్పక్షపాతం అనే ముసుగువేసుకుని పార్టీ కార్యకర్తల్లా చెలరేగిపోతున్న మీడియాలతోనే ప్రమాదం.నిష్పకక్షపాత ముసుగులో నేడు కొన్ని మీడియాలు చేస్తున్న ఆరాచకాలు బాబుగారి తెలియవా? ఇలాంటి మీడియాలకు పరోక్షంగా అన్నిరకాల సాయాలు చేస్తున్నదెవరో ఈ రాజకీయ ఉద్దండ నేతకు తెలియకపోవడం విచారకరం.తమకు నిత్యం బాకా ఊదే టీవీ5 అనే మీడియా అధిపతికి టీటీడీ బోర్డు ఛైర్మెన్ వంటి కీలక పదవి ఇచ్చింది ఎవరో మరి చంద్రబాబుకు తెలియకపోవడం విడ్డూరం.టీవీ5 అధిపతికన్నా గొప్ప జర్నలిస్టు సంస్థ లేదని ఆయనకు ఈ పదవి కట్టబెట్టారా? లేక ఆయన తెలుగుదేశంకు కొమ్ముకాస్తున్నాడని ఆ పదవి ఇచ్చారా? బాబుగారే చెప్పాలి. ఇక నిష్పక్షపాత ముసుగులో ఆంధ్రజ్యోతి,ఈనాడు వంటి పత్రికలు చేస్తున్నది పార్టీ జర్నలిజమా? లేక ప్రజా జర్నలిజమా? చంద్రబాబు గారు సెలవియ్యాలి? ఈ మీడియాలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం లేదా? ఈ ప్రశ్నకు కూడా చంద్రబాబు సమాధానం చెప్పాలి.

10లో..




# మూసీ ప్రక్షాళన చేసి తీరతాం

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు

## ఎవరు అడ్డుకోవాలని చూసినా ప్రాజెక్టు ఆగదు

- అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు నిలవదు
- ఇది దైవ కార్యం
- సీఎం రేవంత్ రెడ్డి
- ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన
- ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు
- ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం..
- ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి.. ప్రజలే మాకు దేవుళ్లు
- వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం
- చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం
- ఢిల్లీలా హైదరాబాద్‌ను కానివ్వం

'హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం.'



9లో..

## 50 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్ర..

### ఈఎంఐలు ఎవడు కట్టాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:** మూసీ సుందరీకరణ పేరుతో 50 వేలమందిని రేవంత్ రెడ్డి రోడ్డున పడేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. పేదల ఇళ్లను కూల్చి మూసీ సుందరీకరణ చేపట్టడానికి బీఆర్ఎస్ వ్యతిరేకమని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ మరోసారి స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ఎత్తున చేపట్టాలనుకుంటున్న మూసీ సుందరీకరణతో పేదలు రోడ్డున పడతారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ సర్కార్ ఈ ప్రాజెక్ట్ పేరు ఎత్తినప్పటి నుంచి ప్రజల మధ్య తిరుగుతూ బాధితుల మొర వింటున్న కేటీఆర్ ప్రజల్లోని వ్యతిరేకతను వెల్లడించారు.'మొన్న నేను పాదయాత్ర చేస్తే చిన్న పిల్లగాడు వచ్చి అంకుల్ నా కిడ్డీ బ్యాంక్ తీసుకొని రేవంత్ రెడ్డికి ఇచ్చి మా ఇల్లు వదిలేయండని చెప్పమని చెబుతున్నాడు. మధ్యతరగతి ప్రజలు పైసా పైసా కూడబెట్టి లోన్ తెచ్చుకొని ఇల్లు కట్టుకుంటే.. ఇవాళ వాళ్ళ అందరిని ఎత్తి అవతల పడేస్తా అంటే ఈఎంలు ఎవడు కట్టాలి?' అని రేవంత్ సర్కార్ వైఖ రిని కేటీఆర్ ప్రశ్నించారు.ఈ సందర్భంగా పేదలైతే ఒకలా, పెద్దలైతే మరోలా వ్యవహరిస్తున్న హైడ్రాపై కూడా కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్ అంటూ పేదల ఇళ్లను కూల్చేందుకు ఏమాత్రం ఆలోచించని హైడ్రాకు రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి ఇంటికి దారి మాత్రం తెలియడం లేదని కేటీఆర్ విమర్శించారు.

## భార్యతో అసహజ శృంగారం నేరం కాదు

### మధ్యప్రదేశ్ హైకోర్టు తీర్పు

**గ్వాలియర్:** ఓ కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. భార్యతో 'అసహజ శృంగారం' జరిపారన్న ఆరోపణలపై భర్త మీద ఐపీసీ సెక్షన్ 377 కింద కేసు నమోదు చేయడం చెల్లదని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్వాలియర్ ధర్మాసనం కీలక తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళ్తే.. మధ్య ప్రదేశ్‌లోని భింద్ జిల్లాకు చెందిన ఓ మహిళ తన భర్తపై తీవ్ర ఆరోపణలు చేసింది.తన భర్త తనపై అసహజ శృంగారానికి పాల్పడ్డాడని, వరకట్నం కోసం వేధించాడని, దాడిచేసి బెదిరించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో పోలీసులు ఆమె భర్తపై సెక్షన్ 377 (అసహజ నేరాలు), 498 (వరకట్న వేధింపులు), 323 (దాడి), 506 (బెదిరింపులు) కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును రద్దు చేయాలని కోరుతూ భర్త హైకోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ మిలింద్ రమేష్ ఫడ్కే, సెక్షన్ 377 కింద నమోదైన కేసును కొట్టివేశారు.వివాహిత దంపతుల మధ్య జరిగే లైంగిక చర్యలను ఈ సెక్షన్ కింద నేరంగా పరిగణించలేమని ధర్మాసనం అభిప్రాయపడింది. వైవాహిక బంధంలో భర్త తన భార్యతో చేసే లైంగిక చర్య అత్యాచారం కాదని సెక్షన్ 375 లో ఉన్న మినహాయింపును కోర్టు ప్రస్తావించింది. అందువల్ల భార్యాభర్తల మధ్య జరిగే అసహజ సంభోగాన్ని కూడా సెక్షన్ 377 కింద నేరంగా చూడలేమని స్పష్టంచే సింది. అయితే వరకట్న వేధింపులు, దాడి, బెదిరింపులకు సంబంధించిన ఇతర సెక్షన్ల కింద కేసులను కొట్టి వేయడానికి కోర్టు నిరాకరించింది. అసహజ శృంగార



ఆరోపణ మినహా ఇతర ఆరోపణలపై విచారణ కొనసాగించాలని ఆదేశించింది. ఇటీవల గ్వాలియర్-చంబల్ ప్రాంతంలో వైవాహిక వివాదాల్లో సెక్షన్ 377ను ఆయుధంగా వాడుతున్నారని కోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.

## అంగన్వాడీ సమస్యలను పరిష్కరిస్తాం

### చిన్నారుల కోసం 'తొలి ముద్ద' పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్:** అంగన్వాడీ చిన్నారులకు అల్పాహారం అందించేందుకు 'తొలి ముద్ద' పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. ఈ పథకం ద్వారా ఉప్మా, కిచిడీ మిక్స్‌ను చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్‌గా అందించనుంది ప్రభుత్వం.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..'గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యమిచ్చారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రత ఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తోంది. అందుకే తాజాగా.. బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారంభించాం. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టింది' అని అన్నారు. ఈ కార్యక్రంలో అంగన్వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు ముఖ్యమంత్రి. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం ఆదేశించారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందని వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామన్నారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీమ్, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ ఛైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అలాగే ఎల్బీ స్టేడియంలో లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ ఆటల పోటీలు నేడు, రేపు కొనసాగనున్నాయి. ఆదివారం రవీంద్ర భారతిలో కల్చలర్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

# సమగ్ర భూ రీ సర్వే (నక్ష) పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని భవాని కుంట తండాలో నక్ష సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**
**ఎంపిడిఓ కార్యాలయంలో నక్ష సర్వే పురోగతిని సమీక్షించిన కలెక్టర్**



వాస్తవం : వర్ధన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాల పరిష్కారం మరియు యాజ మాన్య హక్కుల నమోదు కోసం చేపట్టిన సమగ్ర భూ రీ సర్వే (నక్ష) కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించా రు.శనివారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలోని భవానీకుంట తండాలో వివిధ శాఖల అధికారులతో పాటు సర్వే బృందాల సహకారంతో జిల్లా కలెక్టర్ పంట పొలాల్లో నేరుగా పర్యటిం చారు. ఈ సందర్భంగా సర్వే జరుగుతున్న భూముల సరిహ ద్దులను, కొలతలు మరియు సంబంధిత రికార్డులను పరిశీలిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర భూ సర్వేలో భాగంగా జియో కోఆర్డినేట్లు, డ్రోన్ సర్వే మరి యు మ్యాపింగ్ సాంకేతికతలను వినియోగించి భూముల హ ద్దులను ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద వర్ధన్న పేట మున్సిపాలిటీ పరిధిలో నక్ష సర్వే చేపట్టి భూముల హ ద్దులు, మ్యాపింగ్ పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. సర్వే లో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది ఆయా భూములకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.అనంతరం వర్ధన్నపేట ఎంపీడీవో కార్యాలయం లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నక్ష సర్వేను సమర్థవంతం గా, వేగవంతంగా పూర్తి చేయడానికి పలు సూచనలు చేశా రు. మున్సిపల్ పరిధిలోని 10,240 ఎకరాల వ్యవసాయ భూ మిలో 6,379 ఎకరాలకు రీ సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 4,652 ఇండ్లకు గాను సర్వే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 158 బ్లాకు లలో 102 బ్లాకుల్లో రీ సర్వే పూర్తయినట్లు తెలిపారు. మిగ తా బ్లాకుల్లో కొనసాగుతున్న సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా భూముల కొల తల శాఖ అధికారి శ్రీనివాసులు, ఆర్డీవో సుమ, తహసిల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మున్సిపల్ కమిష నర్ సుధీర్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ జరపాలి

**ఆత్మూరి శ్రీకాంత్**

వాస్తవం : కాటారం

కాటారం కేంద్రంలోని ఏఎంసీ పరిధిలో జరుగుతున్న మట్టి తవ్వకాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఈ అంశం పై కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని సిపిఐ(ఎంఎల్) లిబరే షన్ జిల్లా కమిటీ సభ్యుడు ఆత్మూరి శ్రీకాంత్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తపల్లి కంబాలపాడు శివారులోని సర్వే నెంబర్ 45/5లో ఉన్న అసైన్డ్ లావాణి పట్ట భూమిలో మార్కెట్ నిర్మాణం పేరుతో మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. ఘటన స్థలానికి వెళ్లినప్పుడు మైన్స్ శాఖ అనుమతి ఉందని సంబంధిత వారు ఒక లేఖ చూపించినట్లు తెలిపారు.ఎమ్మార్వోను ప్రశ్నించగా మైన్స్ శాఖకు సమాచారం ఇచ్చామని చెప్పినట్లు, మైన్స్ శాఖ అధికారులను సంప్రదించగా అది అసైన్డ్ భూమి అనే విష యం తమకు తెలియదని, అది రెవెన్యూ శాఖ పరిధిలోనిదని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయంలో అధికారులు పరస్ప రం బాధ్యతలను ఒకరిపై ఒకరు మళ్లిస్తున్నట్లుగా కనిపిస్తున్న దని అభిప్రాయపడ్డారు.లావాణి పట్ట భూమిలో మట్టి తీయా లంటే కలెక్టర్ ప్రత్యేక అను మతి అవసరమని తెలిపా రు. అయితే చూపించిన లేఖలో 1600 మెట్రిక్ ట న్నుల మట్టికి రూ.41,600 చలాన్ చెల్లించినట్లు ఉన్న ప్పటికీ, కాంట్రాక్టర్ మాత్రం లక్ష రూపాయలు చెల్లించా మని చెప్పినట్లు పేర్కొన్నా రు. దీనిపై స్పష్టత అవసరమని తెలిపారు.ఈ



అంశంపై కలెక్ట ర్ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపిం చాలని, విచారణలో ఏవైనా అక్రమాలు తేలితే సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే భూమి విచారణకు సంబంధించిన పత్రాలు, మైన్స్ శాఖ పరిశీలన వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఈ విషయంపై ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిప త్రం అందజేస్తామని తెలిపారు. స్పందన లభించకపోతే ఆం దోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# కేజీబీవీ విద్యార్థులకు వైద్య పరీక్షలు

వాస్తవం : మొత్తూర్

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మం డల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వల్పజ్వరము, దగ్గు, జలు బుతో బాధపడుతున్న వారికి చికిత్స అందజేసి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు. విద్యార్థినిలు సీజనల్ వ్యాధుల పట్ల అవ గాహన ఉండాలని మందులు క్రమం తప్పు కుండా వాడాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు నవీన్ సింగ్, గాంధీ, మా



ధవి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని యాదమ్మ పాల్గొన్నారు.

# ఉచితంగా కూరగాయల విత్తనాల పంపిణీ



**రైతులకు ఉపయోగపడే కార్యక్రమం**
**డిఏవో మణి**

వాస్తవం : కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ఉచిత విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 03:00 గంటలకు కాటారం అంగడి బజార్‌లో ఈ కార్యక్రమం జరగనుందని కాటారం డివిజన్ హార్టికల్చర్ అధికారి మణి తెలిపారు.జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నూతన విత్తనాల పంపిణీకి ప్రత్యేక నిధులు కేటాయించి చర్యలు చేపట్టిందని వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నూతన పద్ధతుల్లో సాగు చేపట్టి అధిక లాభాలు పొందాలని సూచించారు.కార్యక్రమానికి హాజరయ్యే రైతులు తమ వ్యవసా య భూమి పట్టా పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు మరియు ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో వెంట తీసుకురావాలని తెలిపారు. విత్తనాలు కేవలం రైతులకు మాత్రమే పంపిణీ చే యబడతాయని స్పష్టం చేశారు.రైతు సోదరులు ఈ అవకాశా న్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# ముగిసిన మొదటి విడత వార్డు సభ్యుల శిక్షణ



వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మొదటి విడత వార్డు సభ్యుల 5 రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసినట్లు ఇం చార్జ్ ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు.మండలంలోని ముప్పిరె డ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల 23 నుంచి నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ తరగతులు పూర్తి చేసుకు న్న వార్డు సభ్యులకు మండల ఇన్చార్జి ఎంపీడీవో కృష్ణమూర్తి శనివారం శిక్షణ తరగతి కార్యాలయంలో శిక్షణ ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి,టీఓటిలు నవీన్ కుమార్,సంగమేశ్వర్,బాలకృష్ణ,ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శులు,అధికారులు,వార్డు సభ్యులు తదిత రులు పాల్గొన్నారు..

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

శనివారం రోజున ఎల్లారెడ్డిపేట మండలంలో వివిధ గ్రామాల లో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల ఏఎంసి వైస్ చైర్మన్ హుండాడి రాంరెడ్డి ఏఎంసీ డైరెక్టర్ మోడీ శీను టౌన్ ప్రెసిడెంట్ చిన్ని బాబు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

వాస్తవం



# ఏప్రిల్ 7న కోడెల పంపిణీ

అందుబాటులో 300 కోడెలు

ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాల చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఏప్రిల్ 7 న రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పరిధి తిప్పాపూర్ లోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని మధ్యస్థం నుంచి పెద్దగా ఉన్న 300 కోడెలు మంగళవారం ఉదయం 07.00 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, తమ సమీప మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ నుంచి ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో ఏప్రిల్ 7 న మంగళవారం ఉదయం 07.00 గంటలకు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు కోడెల కోసం రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు.జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు.కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు.

# జోగినాథునికి పులుగు వారు వెండి ప్రతిమ అందజేత



పులుగు కిష్టయ్య జ్ఞాపకార్థం

వాస్తవం : అందోల్

జోగిపేట టీఎన్జీవోస్ మాజీ అధ్యక్షులు టీఎన్జీఎస్ జిల్లా నాయకులు స్వర్గీయ పులుగు కిష్టయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 500 గ్రాముల వెండి జోడు లింగాల ప్రతిమను అందజేశారు. జోగిపేట జోగినాధుని జాతర సందర్భంగా పులుగు కిష్టయ్య కుమారుడు జోగిపేట మాజీ కౌన్సిలర్ పు లుగు గోపి ఆయన సోదరి డాక్టర్ పూలుగువీన లు వారి బాలాజీ హాస్పిటల్ తరఫున ఈ వెండి పతిమను జోగినాథ స్వామి ఆలయ పూజారి మాడుపతి భద్రపకు ఈ ప్రతిమను అందజేశారు. పు లుగు గోపి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దగ్గరగా ఉంటూ దసరాకు ఏర్పాటు చేసే అమ్మవారి విగ్రహం ఏర్పాటులో ముందుంటాడు, అలాగే శ్రీరామనవమి, వినాయక నవరాత్రుల లో తన వంతు సాయం అందిస్తూ ముందుంటాడని పలువురు అనుకుంటున్నారు.

# వృద్ధ కళాకారులకు పింఛన్ అందించాలి

ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి



వాస్తవం : వేములవాడ

ఉద్యమ కళాకారులకు 50 సంవత్సరాలు దాటగానే ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ అందించి ఆదుకోవాలని ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి కోరారు.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల లో శ్రీరామాంజనేయ కళాబృందం కళాకారులచే చిరుతల రామాయణం రెండు రోజులపాటు నిర్వహించిన నాటక కళా ప్రదర్శనకు ముగింపు పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గ్రామ సర్పంచ్ అనోద శ్రీనివాస్, ఉపసర్పంచ్ నీలం ఓదెలు, ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి, ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షులు భోల్లా కొమురయ్య, తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక అధ్యక్షులు కో-ఆర్డినేటర్ బొద్దు రాములు, తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర నాయకులూ బొజ్జ కనుకయ్య, ప్రముఖ సీనియర్ జానపద గాయకులు తెల్లం మురళీమధు, రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారల దేవయ్య, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు, కళా బృందం కళాకారులు, గ్రామపెద్దలు అందరు పాల్గొన్నారు. చిరుతల రామాయణం నాటక కళా ప్రదర్శనలను అభినందించారు. కళాకారులని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ....ప్రపంచ రంగస్థల దినోత్సవ శుభాకాంక్షలను కళాకారులందరికి తెలియజేస్తు వృద్ధకళాకారులకు ప్రభుత్వం వెంటనే కొత్తగా వృద్ధ్యాప్య పింఛన్ మంజూరు చేసి కళాకారులని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామాంజనేయ కళా బృందం అధ్యక్షులు, సభ్యులు బొజ్జ ఎల్లయ్య, బొజ్జ కొమురయ్య, బొజ్జ పర్శరాములు,నీలం భాస్కర్,సాదిరే రవి,బొజ్జ రాజయ్య, బొజ్జ అయిలయ్య,కూన కనుకయ్య, కళాకారులు పాల్గొన్నారు.

# ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలపై సమీక్ష



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏప్రిల్ 20 నుండి 27 వరకు ఓపెన్ ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సిరిసిల్లలో(3 సెంటర్ లు, వేములవాడలో (2 సెంటర్ లలో జరుగనున్నాయని, అలాగే ఏప్రిల్ 28 నుండి మే5 వరకు ప్రాక్టికల్ పరీక్షలు 1 సెంటర్లో జరుగనున్నాయని,పరీక్షల ఏర్పాట్ల కొరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్ ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ ఛాంబర్ లో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ, పోస్టల్ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ అధికారులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా విద్యాధికారి హాజరయ్యారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్ ,సంబంధిత అధికారులకు ఓపెన్ స్కూలు పరీక్షలు ప్రశాంతంగా జరుగుట కొరకు తగు సూచనలు ఇవ్వడం జరిగినదని జిల్లా విద్యాధికారి డాక్టర్ బి. జగన్ మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సమీక్షలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చేనేత, ఉన్ని సహకార సంఘాల ఎన్నికల జాబితాపై అవగాహన

వాస్తవం : అందోల్

సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని హెచ్డబ్ల్యుసిఎస్, డబ్ల్యు ఐ సి ఎస్ సహకార సంఘాలకు చెందిన ఉన్ని , నేత కార్మికులకు---ప్రాథమిక చేనేత సహకార సంఘాల(పిడబ్ల్యుసిఎస్) )లకు ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా తయారీ తదితర అంశాల పై--- ఒక అవగాహన కార్యక్రమాన్నిశనివారం నాడు నిర్వహించారు.ఇట్టి అవగాహన సదస్సులో ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్ట్ తయారుచేయడానికి , సంఘంలో ఓటుహక్కు కలిగివున్న సభ్యులు - నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు , ఆధార్ కార్డు జిరాక్స్ చేనేత/ఉన్ని సహకార సంఘాల పర్సన్ ఇంచార్జి కమిటీ గార్లకు వీలైనంత తొందరగా సంఘం నందు అందజేయాలని కోరారు.ఈఅవగాహన కార్యక్రమానికి చేనేత సహకార సంఘం పర్సన్ ఇంచార్జి, కమిటీ చైర్మన్ శ్రీ , వర్కలఅశోక్, ఉన్ని సంఘం పర్సన్ ఇంచార్జి కృష్ణయ్య, కమిటీ



చైర్మన్ పెద్దగోళ్ల మురళి, రాజేందర్, సంఘ సభ్యులు ,, చేనేత కార్మికులు ,చేనేత జౌళి శాఖ అధికారులు ,శ్రీ వెంకట్రావు , సహాయ సంచాలకులు, , శ్రీ.జ. ప్రశాంత్ , ఏడిఓ లు హాజరు అయ్యారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

వాస్తవం



# వేములవాడ గౌడ సత్రం సేవలు తెలంగాణకి ఆదర్శం

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్





వాస్తవం : వేములవాడ

వేములవాడలో పట్టణంలో నిర్వహిస్తున్న అఖిల భారత శ్రీ రాజరాజేశ్వరి రేణుక ఎల్లమ్మ గౌడ నిత్య అన్నదాన సత్రం సేవలు యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు.కల్మషం లేని మనసుతో చేస్తున్న ఈ సేవలను గౌడ కుల బాంధవులు విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాశక్తి అమ్మవారి ఆలయంలో గౌడ సత్రం చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని గౌడ కులస్తుల అభ్యున్నతికి కట్టుబడి సినీ నటుడు డాక్టర్ సుమన్ సారథ్యంలో వేములవాడలో గౌడ సత్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు.శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించేందుకు వచ్చే గౌడ భక్తులకు నిత్యం అన్నదాన సేవలు అందించే ఈ సత్రం భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందనీ పేర్కొన్నారు.తెలంగాణలో గౌడ సత్రం ద్వారా భక్తులకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సాధించడం అభినందనీయమన్నారు.ఇంత గొప్ప సేవా కార్యక్రమానికి సినీ నటుడు సుమన్ గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో సత్రం సమర్థవంతంగా నడవడం గర్వకారణమని తెలిపారు.భవిష్యత్తులో ఈ సత్రానికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తానని హామీ ఇచ్చారు.చిన్న వయసులోనే గౌడ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న మహంకాళి శ్రీనివాస్ గౌడ్‌ను బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.రానున్న రోజుల్లో ఈ సత్రం మరింత విస్తరించి మరెన్నో సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు,కాశి పీఠాధిపతి శ్రీమాన్,బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు రేగుల మల్లికార్జున్ ,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కోల కృష్ణస్వామి,రాష్ట్ర నాయకులు దాది అశోక్, గౌడ సత్రం డైరెక్టర్లు సురగొని రాజు, భైరవుని దేవయ్య, అబ్బ గొని సురేష్,రావుల రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు చేయడం బాధాకరం



వాస్తవం : దౌల్తాబాద్

వేతనాలు ఇవ్వాల్సింది పోయి ఆశా వర్కర్లను అరెస్టు చేయడం బాధాకరమని ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు బాలమణి ఆవేదన వ్యక్తం చేశారు. చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్తున్న ఆశా కార్యకర్తలను శనివారం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. తక్షణమే వేతనాలు పెంచి, తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరసన వ్యక్తం చేయడానికి వెళ్లిన వారిని అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సుకన్య, కౌసల్య, రజిత, భాగ్య, షాహిన్ సుల్తానా, సాహిదా, రేణుక, కనక లక్ష్మీ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఆర్థిక భరోసా



వాస్తవం : దౌల్తాబాద్

పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్ అన్నారు. శనివారం రాయపోల్ మంతూర్ గ్రామంలో బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులు బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. పట్నం నిరోషకు రూ.55 వేలు, పడిగె తారకు రూ.43,500 చెక్కులను పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు అవసరమైన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల కాంగ్రెస్ నాయకులు పాల రామగౌడ్, పట్నం యాదగిరి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సాకలి కిష్టయ్య, ఉపాధ్యక్షులు కోతి నర్సింలు, మాజీ సర్పంచ్ మల్లేశం, ఈరమైన యాదగిరి, జనార్దన్ రెడ్డి, డా. చందు, తొడెంగల మహేష్, పాషా, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుంటి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బిట్స్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



వాస్తవం : భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణంలో బాలాజీ స్కూల్ లో శనివారం జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, యూకేజీ మరియు ఐదవ తరగతి పూర్తి అయినా విద్యార్థులని పట్టభద్రులుగా అభినందించారు. తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులు కార్యాక్రమానికి హాజరయ్యారు విద్యార్థుల ప్రతిభని, ఉన్నతిని గుర్తించాలన్నారు. మరియు భవిష్యత్తుకు స్ఫూర్తినివ్వాలని విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి మరియు ఈ వేడుక జరుపుకోవడంవల్ల పిల్లలలో ఆత్మ విశ్వాసం, మానసిక దృఢత్వాన్ని పెంపొందించే అవకాశం ఉందని తెలియచేశారు. జీవితాంతం నేర్చుకోవడానికి ప్రోత్సహించడం వల్ల రాబోయే సవాళ్లను ధైర్యంతో మరియు చిత్తశుద్ధితో స్వీకరించే అవకాశం ఉంటుందని అదే సమయంలో, జ్ఞాపకాలను పదిలపరుచుకోవాలని విద్యార్థులకు తెలియచేశారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

## కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌కి కృతజ్ఞతలు



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ గ్రామీణ మండలంలోని బొల్లారం గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మంజూరైన 5 లక్షల రూపాయల నిధులతో శనివారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ సండెసరి సౌజన్య- మల్లికార్జున్ పనులను ప్రారంభించారు.?ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన తమను గెలిపించినందుకు కృతజ్ఞతగా, ఇచ్చిన మాట ప్రకారం మూడు నెలల లోపే నిధులు మంజూరు చేసిన బండి సంజయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, బొల్లారంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ జావీద్, వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ



వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన రామగిరి మౌనిక ప్రవీణ్ దంపతుల గృహ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రావణి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు గృహ వసతి కల్పించడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న,వార్డ్ మెంబర్ మల్లేష్,కాంగ్రెస్ నాయకులు నిట్టూరి జనార్ధన్,సదవలి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర సవరణ (సార్)పై పోలింగ్ బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ



వాస్తవం : జైపూర్

జైపూర్ మండల పరిధిలోని పోలింగ్ బూత్ స్థాయి అధికారులకు, శనివారం రోజున జైపూర్ తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జైపూర్ తహశీల్దార్ వనజారెడ్డి గారి ఆధ్వర్యంలో ా ×= ( Special Intensive Revision – ప్రత్యేక సమగ్ర సవరణ ) కార్యక్రమం పై శిక్షణ కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్ , పోలింగ్ బూత్ లెవెల్ అధికారులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా ఏప్రిల్ నెలలో సర్ నిర్వహించడం జరుగుతుందని, అందుకనుగుణంగా దీూా లు ముందస్తుగా మరణించిన ఓటర్ల జాబితా, వలస వెళ్లిన ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నాయబ్ తహశీల్దార్ సంతోష్, సర్ కార్యక్రమంలో దీూా లు నిర్వర్తించాల్సిన విధుల పట్ల శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎలక్షన్ సూపర్వైజర్లు అపర్ణ దేవి, తిరుపతి, స్వామి, మండలంలోని దీూా లు అందరూ పాల్గొన్నారు.

## తై బజార్ వేలం రూ. 3.17 లక్షల ఆదాయం



వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన తై బజార్ వేలం శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అనురాధ రమేష్ అధ్యక్షతన వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఇద్దరు పోటీదారులు పాల్గొనగా, దౌల్తాబాద్ గ్రామానికి చెందిన ముక్కెర నర్సింలు అత్యధికంగా రూ. 3 లక్షల 17 వేల ధరకు తై బజార్ ను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనురాధ రమేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పంచాయతీ ఆదాయ వనరులను పెంచే దిశగా ఇటువంటి వేలం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ విజయవంతం



వాస్తవం : వేములవాడ

వేములవాడ కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైనట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. లోక్ ఆదాలత్ పెండింగ్ కేసులను రాజీ చేయడం జరిగిందని, 832 కేసులకు రూ.4,53,08,225 జరిమానా విధించడం జరిగిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం, లోక్ అదాలత్ మెంబర్ లు నాగుల సత్యనారాయణ నక్క దివాకర్ ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్టు, రిమాండ్

వాస్తవం : వేములవాడ ఆర్ సి

వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అచ్చే లాల్ గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఏ. శ్రీనివాసులు గంజాయి మొక్కలను స్వాధీనం చేసిన ఎస్సై శ్రీనివాస్, పిసి మహిపాల్, పిసి సంతోష్ , హోంగార్డ్ ఆనందీలను అభినందించారు. గంజాయి మొక్కలను సాగు చేయడం, గంజాయి ని రవాణా చేయడం, విక్రయించడం లేదా వినియోగించడం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయబడినది.అలాగే, ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు విజ్ఞప్తి చేయబడినది.



# తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి

వాస్తవం : దౌల్తాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన ఉద్యమకారులను అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన ఉద్యమకారులను అరెస్టు చేసి బేగం బజార్ గోషామహల్ పోలీస్ స్టేషన్లకు తరలించిన పోలీసులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రతి ఉద్యమకారుడిని గుర్తించి 250 గజాల ఇల్లు, గుర్తింపు కార్డు, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ హామీల అమలుపై ఎలాంటి చర్యలు కనిపించడం లేదని విమర్శించారు.ఇటీవల ఉద్యమకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటివరకు ఆ దిశగా ముందడుగు వేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ జరుగుతుందని ఆశించినప్పటికీ, అది కూడా జరగకపోవడం నిరాశ కలిగించిందని తెలిపారు.తెలంగాణ సాధన కోసం తాము చేసిన పోరాటాలను గుర్తుచేసుకుంటూ, అధికారంలో ఉన్నవారు ఉద్యమకారులను విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే దిశగా అడుగులు వేస్తామని హెచ్చరించారు.ఇదిలా ఉండగా, అసెంబ్లీ ముట్టడి సందర్భంగా జరిగిన అక్రమ అరెస్టులను అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని ఉద్యమకారులు కోరారు. బీఆర్ఎస్, బీజేపీ ఇతర పార్టీల మౌనం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టియు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, టియుకెవి రాష్ట్ర అధ్యక్షులు వేముల యాదగిరి,రాష్ట్ర నాయకులు బాల్ లక్ష్మి, కందుల ధనలక్ష్మి, మహమ్మద్ సుల్తాన ఉమర్, మిట్టపల్లి స్వరూప, పుట్ట రాజు,చెన్నోజి సుదర్శన్, కృష్ణ గౌడ్, చిత్తర, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# శిరుసనగండ్ల రామ భక్తుల దాహం తీర్చిన ఉప్పల ట్రస్ట్

### ఉప్పల ట్రస్ట్ ఉప్పల వెంకటేష్‌కు రామ భక్తుల దీవెనలు

వాస్తవం : మాడుగుల

శ్రీరామనవమి సందర్భంగా మండల పరిధిలోని ఇర్విన్ గ్రామ సమీపంలో చారగొండ మండలంలోని సిరుసనగండ్ల గట్టు జాతరకు వేలాదిమంది రామభక్తులు జాతరకు తరలివచ్చారు భక్తుల దాహం తీర్చేందుకు మండే ఎండలను దృష్టిలో ఉంచుకొని గట్టు జాతరకు వచ్చిన భక్తుల కోసం తలకొండపల్లి మండలానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ దాదాపు ఒక లక్ష 50000 వాటర్ ప్యాకెట్లను మూడు సెంటర్ల ధర భక్తులకు డిస్ట్రిబ్యూట్ ఉచితంగా చేశారు ఎండ దాహాన్ని తీర్చిన ఉప్పల ట్రస్ట్ వారికి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖకు ఉప్పల వెంకటేష్ కు రామ భక్తులు ప్రశంసలు కురిపించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వాయిస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాలు పాల్గొన్నవారు ఇర్విన్ ఉప్పల ట్రస్ట్ ఇన్చార్జ్ పగడాల శ్రీశైలం బొడ్డుపల్లి నాగేష్ టీఆర్ఎస్ నాయకులు పబ్బు యాదయ్య కొప్పల వెంకటయ్య జార్జిరెడ్డి అల్లాజి బద్ధి నరసింహ జెల్ల శేఖర్ కొప్పుల శివరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయానికి సీఎం శంకుస్థాపన

### కాలుష్య నియంత్రణ పర్యాటక అభివృద్ధే లక్ష్యం
### నిత్యావసరాల కన్నా అత్యవసరం మూసీ ప్రక్షాళన
### నదీనదాలు.. ప్రజోపయోగ నిధులు సీఎం

వాస్తవం : రాజేంద్రనగర్

మూసీ పునరుద్ధరణ లో భాగంగా మూసీ నది ఒడ్డున మంచిరేవులలో శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శనివారం ఆయన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ తోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులతో కలిసి ఆలయ భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గోవు పూజ నిర్వహించి గోశాలను ప్రారంభించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మంచిరేవుల వద్ద మూసీ తీరంలో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అత్యాధునిక హంగులతో ఆధ్యాత్మికతో ఉట్టిపడేలా ఈ ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. చారిత్రక వీరభద్రస్వామి ఆలయ సమీపంలో ఓంకారేశ్వర ఆలయం నిర్మించనున్నారు. ఆలయ నిర్మాణానికి డిజైన్‌ను మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ రూపొందించింది. 8 ఎకరాల విస్తీర్ణంలో ఓంకారేశ్వర స్వామి ఆలయం, ఇతర నిర్మాణాలను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.700 కోట్ల వ్యయం అవుతుందని అంచనా. ఆలయంలో వంద అడుగుల గాలిగోపురాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణ ఆలయ ప్రాంగణంలో 100 అడుగుల ఎత్తైన శివుని విగ్రహం. శృంగేరి శారదా పీఠం జగద్గురువులు మార్గదర్శకత్వానికి అనుగుణంగా ఆలయ రూపకల్పనను సిద్ధం చేశారు. ఈ ఆలయ నిర్మాణంలో సాంప్రదాయ వాస్తు నిర్మాణం తోపాటు ఆధునిక సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేశారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా నిర్మించనున్న ఈ ఆలయ సముదాయంలో 2,000 వాహనాల వరకు పార్కింగ్ సదుపాయం. ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు, పూజలు, హోమాల కోసం అనేక మండపాల నిర్మాణం జరగనుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... మూసి ప్రక్షాళన చేసి కాలుష్య నియంత్రణ, పర్యాటక అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. గోదావరి జలాల మళ్లింపు, రివర్ ఫ్రంట్ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం అని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన చేయడమన్నది ఇప్పుడు నిత్యావసర వస్తువులకన్నా అత్యవసరమని చెప్పుకొచ్చారు. మూసీ పరీవాహక ప్రాంతాన్ని మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా మార్చుతామని వెల్లడించారు. ప్రత్యేకమైన ధ్యానమందిరాలతో ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. అక్కడి సూర్యుడు ఇక్కడ పొడిచినా ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారు. ఇది తమ దీక్ష అని మూసీ నది ప్రక్షాళనతో పాటు దక్షిణ కాశీగా రాణించే విధంగా ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈశ్వరుడి ఆశీర్వాదంతోనే మా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే అడ్డంకులను ఈశ్వరుడే తొలగిస్తాడని ఆకాంక్షించారు. ఎవరైనా దీనిపై దుష్ప్రచారం చేసినా, దీనికి పెడర్థాలు అంటగట్టినా ప్రభుత్వం శివతాండవం చేస్తుందని హెచ్చరించారు. ఎవరెన్ని విమర్శలు,అడ్డంకులు సృష్టించినా మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అందమైన కాలుష్య రహితంగా హైదరాబాద్ నగరాన్ని భావితరాలకు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సముద్ర తీరాలు, నదీనదాలు ప్రజలకు ఉపయోగపడే నిధులు అని వ్యాఖ్యానించారు. వాటిని సంరక్షించుకొని సరియైన పద్ధతిలో ఉపయోగించుకున్నప్పుడే అసలైన అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. దేశంలో సముద్ర తీరాల ప్రాంతాలలో ఉన్న చాలా మహానగరాలు ఎంతో అభివృద్ధి చెందాయని సూచించారు. హైదరాబాద్ నగరం మరో ఢిల్లీ గా మారకముందే మనందరం జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని అన్నారు.





# చిన్న దూరమైనా సీట్ బెల్ట్ ధరించండి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వాస్తవం : గోదావరిఖని

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు రామగుండం కమిషనరేట్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అరైవ్ అలైవ్' ఫేజ్-××× కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చౌరస్తా వద్ద ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనదారుల ప్రాణ రక్షణ ప్రధాన లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు.ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 70 శాతం కేసుల్లో సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే తీవ్రమైన గాయాలు లేదా ప్రాణనష్టం జరుగుతున్నట్లు తెలిపారు.సీట్ బెల్ట్ వినియోగం వల్ల ప్రమాద సమయంలో ప్రాణాపాయం గణనీయంగా తగ్గుతుందని వివరించారు.ఫోర్ వీలర్ వాహనాల్లో ఎయిర్ బ్యాగులు ఉన్నప్పటికీ,సీట్ బెల్ట్ ధరించకపోతే అవి సమర్థవంతంగా పని చేయవని స్పష్టం చేశారు.కాబట్టి ఎయిర్ బ్యాగులు ఉన్నా లేకపోయినా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనం కొనుగోలు సమయంలో ప్రజలు అధునాతన భద్రతా సదుపాయాలు కలిగిన మోడళ్లను ఎంచుకోవాలని, ముఖ్యంగా ఎయిర్ బ్యాగులు,సీట్ బెల్ట్ రిమైండర్లు వంటి భద్రతా లక్షణాలను పరిశీలించాలని సూచించారు.చిన్న దూరమైనా,పెద్ద దూరమైనా ప్రతి ప్రయాణంలో సీట్ బెల్ట్ ధరించడం అలవాటు చేసుకుంటే దాదాపు 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని, ఒకవేళ ప్రమాదం జరిగినా ప్రాణనష్టం లేకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.రోడ్డు భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాహనదారులను సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాదరావు,ఎస్ఐలు రమేష్,అనూష, మనోహర్,ట్రాఫిక్ ఎస్ఐ హరీష్ శేఖర్, రామరాజు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీల అభివృద్ధికి కృషి చేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వాస్తవం : జూబ్లీహిల్స్

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అంగన్వాడీల అభివృద్ధికి అంగన్వాడీల్లో మెరుగైన వసతుల కల్పన కోసం కృషి చేస్తున్న పనులలో భాగంగా పాటిగడ్డలో సుందరీ కరణలో భాగంగా పాత కేంద్రాన్ని సుం దరీకరణలో భాగంగా తన సొంత ఖర్చు తో పనులను ప్రారంభించి శనివారం అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు.అందులో భాగంగా బెంచీలు, టేబుల్స్, కిచెన్ మెరుగుదల , ప్లేట్లు, గ్లాసులు, పిల్లలకు సంభందించిన కిట్ సామగ్రి, ఆడుకునే బొమ్మలు, చదువుకునే పుస్తకాలు, అవసరమైన ఇతర వస్తువులు, ఆరోగ్య పరిరక్షణ కోసం కావాల్సిన కిట్లు, తల్లులకు సంభందించిన కిట్లు, అలాగే అవసరమైన చోట తాగునీటి సదుపాయం,శౌచాలయాలు,లైటింగ్,ఇతర అవసరమైన పరికరాలు అందిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా అంగన్వాడీ ల అభివృద్ధికరణతో పాటు పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారుకార్యక్రమంలో జోనల్ కమిషనర్ మంగతాయారు.డిప్యూటీ కమిషనర్ సుజాత,అంగన్వాడి కేంద్రం ఇంచార్జ్ హరిప్రియ,కేంద్రాన్నినిర్వహిస్తున్న నిర్వహిస్తున్న రజిత పాల్గొన్నారు.



జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190


# ఇందిరమ్మ ఇసుక రవాణాలో చేతివాటం

**అభివృద్ధి పనుల పేరిట పక్కదారి పడుతున్న వైనం**
**ఒక్కో అధికారికి ఒక్కొక్క వాటా**
**సామాన్యునికి దొరకని ఇసుక**
**దీనిపై బీర్కూర్ ఎంఆర్ఓకి వివరణ కోరగా ఫోన్ లేపకపోవడం గమనర్హం**





వాస్తవం : కామారెడ్డి ప్రతినిధి

బీర్కూరు మండలం మంజీరా పరివాహక ప్రాంతం నుంచి వందల ట్రిప్పుల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతూ అభివృద్ధి ఇందిరమ్మ పేరిట పక్కదారి పడుతుందని ఆరోపణలు ఉన్నాయి. మండలంలో పనిచేస్తున్న ఒక్కొక్క అధికారికి ఒక్కొక్క వాటా ఇస్తున్నామని ట్రాక్టర్ల యజమానులు బాహాటంగానే చెబుతున్నారు. అసలు బాన్సువాడ నియోజకవర్గం లో ఆయా మండలాల్లో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నారు ఎంత మేర ఇసుక అవసరం ఇందిరమ్మ ఇండ్లు ఏ దశలో ఉన్నాయి అభివృద్ధి పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి పూర్తిస్థాయిలో విచారణ చేపడితే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయి. కొన్ని నెలలుగా వందల ట్రాక్టర్లు మంజీర పరివాహక ప్రాంతం నుంచి ఇసుకను కొల్లగొడుతూ డి డి ల పేరిట ప్రైవేటు వ్యక్తులకు భారీ డబ్బులు తీసుకొని ఇసుకను అప్పజెప్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఆయా శాఖల అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ మండలంలో కొనసాగుతున్న చించోలి, కిష్టాపూర్ పాయింట్లలలో కొందరు సిబ్బందిని నియమించి ఇప్పటికే వేల ట్రిప్పుల ఇసుకను పంపించారని ఆరోపణలు ఉన్నాయి. ఇసుక ట్రాక్టర్లు నడిపించే వారికి కొందరికి డ్రైవింగ్ లైసెన్స్ సైతం లేకపోవడం మరికొన్ని ట్రాక్టర్లకు నెంబర్ ప్లేట్లు లేక పోవడం ట్రాలీకి ఇంజన్ కి సంబంధం లేకుండా ఉండటం గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని వారికి కావాల్సింది ఇసుక తరలింపు జేబులు నింపుకోవడం తప్ప కఠిన చర్యలు తీసుకోవడం కాదని ఆయ మండలాల ప్రజలు సంబంధిత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పరిమితినీ మించి ఓవర్ స్పీడుతో రైమంటూ ట్రక్టర్లు ఒకేరోజు ఒకే డి డి పై పదుల సంఖ్యలో తరలించేందుకు ఓవర్ స్పీడుతో ట్రక్టర్లు నడిపిస్తున్నారని తెలుస్తుంది. గత కొన్ని నెలలుగా బీర్కూరు మండలంలో కొనసాగిన ఇసుక ట్రిప్పులను పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అసలు డీడీలు తీసిన ఎన్ని ఏ అభివృద్ధి పనులకు ఇసుకను తరలించారు ఎక్కడెక్కడ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను వేశారు పూర్తిస్థాయిలో సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక టీంల ద్వారా విచారణ చేపడితే అసలు బాగోతం సంబంధిత అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం అవుతుంది. ట్రాక్టర్ల యాజమాన్యాల సైతం ఒక యూనియన్గా ఏర్పడి ఒక్కొక్క అధికారికి ఒక్కొక్క వాటా అంటూ తిలాపాపం తలా పిడికెడు అన్నట్లు ఆయా శాఖల అధికారులకు ముట్టజెప్పుడు ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రైవేట్ వ్యక్తులకు దర్జాగా ఇసుకను పంపిస్తూ డీడీలు తీసిన వారికి రోజుల తరబడి కార్యాలయాలు చుట్టూ తింపుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. బీర్కూరు మండలంలో ఓ అధికారి అన్ని తానే అంటు వ్యవహరిస్తూ సంబంధిత అధికారులు మజ్జిగ చేసుకుని పూర్తి స్థాయిలో ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు ఇసుకపై యజమాయిషి చెలాయిస్తున్నారని సమాచారం. డీడీలు రాసే వారికి సైతం ట్రక్టర్ల యజమానుల నుంచి కొంతమేర ప్రతిరోజు చెల్లిస్తూ తమకు అనుకూలంగా డీడీలు రాయించు కొని ప్రైవేటు వ్యక్తులకు ఇసుక డిమాండ్ ను క్యాష్ చేసుకుంటున్నారని తెలుస్తుంది. బీర్కూరు మండలంలో జరుగుతున్న ఇసుక తంతుపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి ఏ మేరకు అభివృద్ధి పనులకు ఇసుక తరలింది ఇందిరమ్మ ఇళ్లకు తరలిన ఇసుక ఎంత తదితర అన్ని విషయాలు కులం కుశంగా విచారణ చేపడితే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయి దీనికి తోడు ఏ ఏ అధికారికి ఇందులో ఎంతెంత వాటా ఉంది ఏ అధికారి అన్ని తానే ఇసుక విషయంలో ముందు నడిపిస్తున్నాడో పూర్తిస్థాయిలో బహిర్గతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇంత జరుగుతుండగా సామాన్యునికి ఇసుక కావాలంటే సవ లక్ష కాగితాలు అడుగుతున్న అధికారులు అదే ప్రైవేట్ వ్యక్తులు వందల ట్రిప్పులు డంపింగ్లు చేసుకోవడానికి ఎలాంటి కాగితాలు అడగడం లేదని సమాచారం. బీర్కూరు మండలంలో ఈ తంతు గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న సంబంధిత ఉన్నతాధికారులు ఇటువైపు ఎందుకు కన్నెత్తి చూడడం లేదని దీనిపై బాధ్యులపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. మంజీరా పరివాహక ప్రాంతం నుంచి సహజ సంపాదన కొల్లగొడుతూ అవసరానికి మించి డిడి ల పేరిట అక్రమ ఇసుకను పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ శాఖల అధికారులకు ఎంతెంత వాటా ఉందో పూర్తి స్థాయిలో బయటపెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు సామాన్యునికి సైతం మంజీరా చెంతనే ఉన్న ఒక్క ట్రక్టర్ ఇసుక కోసం నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని అంత నిజాయితీగా ఇసుక కొనసాగితే ప్రైవేటు స్థలాల్లో పదుల సంఖ్యలో ట్రిప్పులు ఏ విధంగా వేశారు సంబంధిత అధికారులు తెలపాలని ప్రశ్నిస్తున్నారు. డీడీలు కడితే చాలని సంబంధిత అధికారులు వాటాలు పంచుకొని అక్రమ ఇసుకసురులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు బీర్కూరు మండలంలో కొనసాగుతున్న ఇసుక తంతుపై గత కొన్ని నెలల అసలు ఏం జరిగిందో డీడీలు ఎన్ని తీసారు ఇసుక ఎక్కడికి వెళ్లిందో అన్ని విషయాలను పరిగణలకు తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని బీర్కూరు మండల వాసులు కోరుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్ల అరెస్ట్



వాస్తవం : జైపూర్

సాధించుకున్న తెలంగాణలో ఆశా వర్కర్లు చేస్తున్న సేవ వర్ణనాతీతం.. అలాంటి ఫోర్త్ గ్రేడ్ ఆశ వర్కర్లకు మూడు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారి జీవన పరిస్థితి పూర్తిగా స్తంభించిపోయింది. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు రాజ్యాంగం కల్పించిన హక్కు ద్వారా నిరసన తెలుపాలి అనుకున్న అది సాధ్యం కావడంలేదని ఆవేదన చెందుతున్నారు. నా కుటుంబ కష్టంగా ఉంది అని నిరసన తెలియజేయడానికి కూడా పోలీసులు సహకరించడం లేదు. ఇంట్లో ఉన్న వారిని రాత్రి అని చూడకుండా తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్లో ఆడవారిని కూర్చోబెడుతున్నారు. మంచిర్యాల జిల్లాలో పూర్తిగా ఆశా వర్కర్ల అరెస్టులపర్వం జోరుగా కొనసాగుతుంది.. ప్రజాస్వామ్యం లో నిరసన తెలియజేసుకోవడానికి కూడా అవకాశం లేకపోవడం సాధించుకున్న తెలంగాణలో కరువైపోతుందని ఆశ వర్కర్లు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత... కేసు నమోదు



వాస్తవం : మాడుగుల

మండల పరిధిలోని అందుగుల గ్రామ శివారులో ఉదయం ఆరు గంటల సమయంలో మాడుగుల పోలీస్ సిబ్బంది గస్తీ నిర్వహిస్తుండగా అందుగుల వాగు నుండి ఒక ట్రాక్టర్ అనుమానస్పదంగా వస్తున్నాడంతో అట్టి ట్రాక్టర్ ను ఆపి తనిఖీ చేయగా ఆ ట్రాక్టర్ యొక్క ట్రాలీ నందు ఇసుక నింపబడి ఉంది. దాంతో ట్రాక్టర్ డ్రైవర్ ను ఇసుక రవాణాకి సంబంధించిన అనుమతుల గురించి అడగగా అతను తన వద్ద ఎటువంటి అనుమతులు లేవని తెలిపి అట్టి ఇసుకను దొంగతనంగా అందుగుల వాగు నుండి ఇసుక తరలిస్తున్నట్లు తెలిపారు, అట్టి ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 06ఈఎఫ్ 7980 గాల టక్టర్ ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న డ్రైవర్.యజమాని అయినా కొప్పుల శంకర్ ట్రాక్టర్ పై పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని మాడుగుల సిఐ వేణుగోపాల్ రావు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతమైనట్లు,ఈ కార్యక్రమంలో 14,820 కేసుల ను పరిష్కరించడం జరిగిందని అందుకు గాను రూ.6,74,41,119 లను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప నీరజ తెలిపారు.కేసుల వివరాలు:మోటార్ వాహన ప్రమాద కేసులు 13,సివిల్ తగాదాలు 17,క్రిమినల్ కేసులు 330,ఎక్సైజ్ కేసులు43,చెక్ బౌన్స్ కేసులు 20,కుటుంబ తగాదాలు 10 , బ్యాంకు కేసులు 45,డ్రగ్స్ కేసులు 10,డ్రంక్ అండ్ డ్రైవ్ 1851,ట్రాఫిక్ చలాన్ కేసులు 12481 లకు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, రక్షిదారులు పాల్గొన్నారు.







వాస్తవం



# మూసీ ప్రక్షాళన

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు

# చేసి తీరతాం

## ఎవరు అడ్డుకోవాలని చూసినా ప్రాజెక్టు ఆగదు

- అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు నిలవదు
- ఇది దైవ కార్యం
- సీఎం రేవంత్ రెడ్డి
- ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన
- ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు
- ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం..
- ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి.. ప్రజలే మాకు దేవుళ్లు
- వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం
- చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం
- ఢిల్లీలా హైదరాబాద్‌ను కానివ్వం

హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం.



రంగారెడ్డి: మార్చి 28:

రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి?. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదు.శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారింది.హైదరాబాద్ చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి దాపురించింది. ఢిల్లీ లాంటి నగరాల్లో కాలుష్యంతో జన జీవనం స్తంభించింది. అలాంటి నగరాల నుంచి మనం నేచుకోవాల్సిన అవసరం ఉంది. మూసీ పరీవాహకంలో మతసామరస్యానికి చిహ్నంగా మసీదు, చర్చిని నిర్మించబోతున్నాం. గోదావరి జలాలను తరలించి మూసీలో నిరంతరం నీరు పారేలా చర్యలు తీసుకుంటున్నాం. మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రజల కష్టాలు చూడలేని వారు రాయి కంటే కఠినాత్ములు. మానవ తప్పిదాలను సరిదిద్దకపోతే చరిత్ర మనల్ని క్షమించదు. మూసీ పరీవాహక ప్రజాప్రతినిధులు నదీ ప్రక్షాళన చెయ్యాల్సిందే అని రాజకీయాలకు అతీతంగా మద్దతు ఇస్తున్నారు.కానీ తాము చేయలేనిది ఎవరూ చేయొద్దనే అక్కసుతో కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో ఎన్నో పదవులు అనుభవించిన మా అక్క కుమారుడు.. అభివృద్ధిని అడ్డుకోవడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజా ప్రతినిధిగా ఉండే అర్హత ఉందా?. మా అక్కకు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. నీ పుత్ర రత్నం నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో వేసిన కేసును వెనక్కి తీసుకోవాలి. లేకపోతే ప్రజలే మిమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారు. మీ వెనక ముసుగు తొడుక్కున్న వారికీ చెబుతున్నా ఇలాగే వ్యవహరిస్తే ఇప్పుడున్న స్థానం కూడా వారికి ఉండదని సీఎం హెచ్చరించారు.

# పడిక్కల్ ఊచకోత..




## ఆరంభ పోరులో సన్‌రైజర్స్ ఓటమి

ఐపీఎల్ ఆరంభ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఓటమి తప్పలేదు. భారీ స్కోర్ల మ్యాచ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(61), విరాట్ కోహ్లీ(69 నాటౌట్)ల మెరుపులతో ఆర్సీబీ జయకేతనం ఎగురవేసింది. హైదరాబాద్ నిర్దేశించిన 202పరుగుల ఛేదనలో ఆరంభంలో ఫిలిప్ సాల్ట్(8) ఔటైనా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ పడిక్కల్ సునామీలా విరుచుకుపడ్డాడు. రజత్ పాటిదార్(31) ధనాధన్ ఆటకు కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్ తోడవ్వగా ఆర్సీబీ అలవోకగా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. పంతొమ్మిదో సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ పంజా విసిరింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆర్సీబీ భారీ లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. కొండంత ఛేదనలో దేవ్‌దత్ పడిక్కల్(61) ఊచకోతకు విరాట్ కోహ్లీ(69 నాటౌట్) క్లాస్ బ్యాటింగ్ తోడవ్వగా సన్‌రైజర్స్ బౌలర్లు బేజారయ్యారు. చిన్నస్వామి స్టేడియంలో పడిక్కల్, కోహ్లీ మెరుపులతో లక్ష్యం కరుగుతూ పోయింది. మూడో వికెట్‌కు పడిక్కల్‌తో 28 బంతుల్లోనే యాభై రన్స్ పిండుకున్న విఆరాట్ ఆ తర్వాత రజత్ పాటిదార్(31)తో కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.మలింగ ఓవర్లో దూబే క్యాచ్‌తో పటిదార్ ఔటవ్వగా.. ఆ తర్వాతి బంతికే జితేశ్ శర్మ(0) సైతం వెనుదిరిగాడు. అయినా కోహ్లీ ఉండడంతో ఆర్సీబీ జట్టు కూల్‌గా ఉంది. హర్షల్ పటేల్ ఓవర్లో సిక్సర్, ఫోర్, ఫోర్ బాదిన కోహ్లీ జట్టును గెలిపించాడు. 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని అందుకున్న బెంగళూరు అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల వైఫల్యంతో కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ఇషాన్ ఓటమిని ఎదుర్కొన్నాడు. పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆదిలో తడబడినా కోలుకుంది. టాపార్డర్ విఫలమైన చోట ఇషాన్ కిషన్(80 :38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ఇషాన్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు.అనంతరం అనికేత్ వర్మ(43: 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) నేనున్నాగా అంటూ తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇషాన్, అనికేత్ మెరుపులతో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యర్థికి 202 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.



# ఇషాన్ కిషన్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్ మొదటి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్(80) రెచ్చిపోయాడు. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో విరుచుకుపడిన అతడు జట్టుకు స్కోర్‌నందించాడు. ఆర్సీబీ పేసర్ జాకబ్ డఫ్ఫీ(3-22) ధాటికి ఆరంభంలోనే కష్టాల్లో పడిన సన్‌రైజర్స్‌ను హెన్రిచ్ క్లాసెన్(31)తో ఆదుకున్న ఇషాన్ సిక్సర్లతో హోరెత్తించాడు. సాల్ట్ మెరుపు ఫీల్డింగ్‌తో అతడు ఔటయ్యాక ఆఖర్లో అనికేత్ వర్మ(43) దంచేశాడు. 19వ ఓవర్లో ఈ చిచ్చర పిడుగు 17 పరుగులు పిండుకోగా.. హైదరాబాద్ 201 పరుగులు చేయగలిగింది.పంతొమ్మిదో సీజన్ ఆరంభ పోరులో టాస్ ఓడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆదిలో తడబడినా కోలుకుది. టాపార్డర్ విఫలమైన చోట ఇషాన్ కిషన్(80 38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. హెన్రిచ్ క్లాసెన్(31) జతగా 97 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పిన ఇషాన్ భారీ స్కోర్‌కు బాటలు వేశాడు. అనంతరం అనికేత్ వర్మ(43 18 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లు) నేనున్నాగా అంటూ తనమార్క్ విధ్వంసంతో ఆర్సీబీ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఇషాన్, అనికేత్ మెరుపులతో ఆరెంజ్ ఆర్మీ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.జాకబ్ డఫ్ఫీ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో సిక్సర్‌తో అలరించిన అభిషేక్ శర్మ(7) దూకుడు పెంచే క్రమంలో టైమింగ్ కుదరక జాకబ్ డఫ్ఫీ(3-22) ఓవర్లో వెనుదిరిగాడు. చివరి బంతికి సిక్సర్ కొట్టే ప్రయత్నంలో ట్రావిస్ హెడ్(11) బౌండరీ లైన్ వద్ద సాల్ట్ చేతికి చిక్కాడు. దాంతో.. రెండు కీలక వికెట్లు కోల్పోయింది. అనంతరం కెప్టెన్ ఇషాన్ కిషన్(23 నాటౌట్) జతగా క్రీజులో నిలుస్తాడనుకున్న నితీశ్ రెడ్డి(1) సైతం తేలికగావికెట్ ఇచ్చేశాడు. డఫ్ఫీ బౌలింగ్‌లోనే పేలవ షాట్ ఆడి చేతికి చిక్కాడు. మూడు వికెట్లు పడిన వేళ అభినందన్ సింగ్ ఓవర్లో రెచ్చిపోయిన ఇషాన్ వరుసగా సిక్స్, ఫోర్, సిక్స్ బాదడంతో పవర్ ప్లేలో 3 వికెట్ల నష్టానికి ఎస్ఆర్‌హెచ్ 49 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్(31), ఇషాన్‌లు దూకుడు పెంచి 28 బంతుల్లోనే 50 రన్స్ జోడించి ఆదుకున్నారు.డాపెడా బౌండరీలతో వీరిద్దరు విరుచుకుపడగా 13వ ఓవర్లోనే స్కోర్ 120 దాటింది. అయితే.. షెపర్డ్ ఓవర్లో బౌండరీ లైన్ వద్ద సాల్ట్ స్టన్నింగ్ క్యాచ్‌తో క్లాసెన్ పెవిలియన్ చరగా.. సిక్సర్ బాదిన సలీల్ అరోరా(9)ను సుయాశ్ వెనక్కి పంపాడు. సాల్ట్ పరుగెడుతూ ఒంటిచేత్తో క్యాచ్ అందుకోవడంతో ఇషాన్ ఔటవ్వగా.. 155 వద్ద ఆరో వికెట్ పడింది.ప్రధాన ఆటగాళ్లు ఔటనా ఒత్తిడికి లోనవ్వని అనికేత్ వర్మ(43) క్లాస్ ఆటతో చెలరేగాడు. భువనేశ్వర్, కృనాల్ ఓవర్లో సొగసైన బౌండరీలతో అలరించాడు. షెపర్డ్ వేసిన 18వ ఓవర్లో స్ట్రెయిట్‌గా 100 మీటర్ల సిక్సర్ బాదిన ఈ చిచ్చరపిడుగు.. తర్వాతి బంతికి ఫోర్, సిక్సర్ రాబట్టాడు. అదే ఓవర్లో అతడు ఔట్‌కాగా చివరి ఓవర్లో 9 పరుగులు రావడంతో హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది.

# నీతులు చెప్పడానికే?

## అటు వేమూరి..ఇటు బాబు..సేమ్ టూ సేమ్




**ఏపీలో,తెలంగాణలో అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న మీడియాల్లో ఏవి పార్టీ మీడియాలు?ఏవి జర్నలిజం ముసుగేసుకున్నవి అని లెక్కతేల్చితే పార్టీ మీడియాలను వేళ్లమీద లెక్కించొచ్చు.ఇక పాత్రికేయ ముసుగేసుకుని మీడియా కార్యాలయాలను పార్టీ కార్యాలయాలుగా మార్చిన మీడియాల లిస్ట్ అంతా చంద్రబాబు గుప్పిట్లోనే ఉందనేది జగమెరిగిన సత్యం.మరి ఇలాంటి మీడియాలతో సమాజానికి ఏం మేలో బాబుగారే చెప్పాలి.బాబుగారి నోటి వెంట వచ్చిన ఈ నీతి వాఖ్యాలు నిజంగా అద్భుతం.కాకపోతే మీడియాలు నేరుగా ఓ పార్టీనో,రాజకీయ నేతనో నిర్వహిస్తే ప్రమాదం లేదు.ఎందుకంటే ఆ పార్టీ ఆధ్వర్యంలో నడిచే మీడియాలు ఇష్టమున్నవారు చదవుతారు..లేదంటే వదిలేస్తారు. అయితే నిష్పక్షపాతం అనే ముసుగువేసుకుని పార్టీ కార్యకర్తల్లా చెలరేగిపోతున్న మీడియాలతోనే ప్రమాదం.నిష్పకక్షపాత ముసుగులో నేడు కొన్ని మీడియాలు చేస్తున్న ఆరాచకాలు బాబుగారి తెలియవా? ఇలాంటి మీడియాలకు పరోక్షంగా అన్నిరకాల సాయాలు చేస్తున్నదెవరో ఈ రాజకీయ ఉద్దండ నేతకు తెలియకపోవడం విచారకరం.తమకు నిత్యం బాకా ఊదే టీవీ5 అనే మీడియా అధిపతికి టీటీడీ బోర్డు చైర్మెన్ వంటి కీలక పదవి ఇచ్చింది ఎవరో మరి చంద్రబాబుకు తెలియకపోవడం విడ్డూరం.టీవీ5 అధిపతికన్నా గొప్ప జర్నలిస్టు సంస్థ లేదని ఆయనకు ఈ పదవి కట్టబెట్టారా? లేక ఆయన తెలుగుదేశంకు కొమ్ముకాస్తున్నాడని ఆ పదవి ఇచ్చారా? బాబుగారే చెప్పాలి. ఇక నిష్పక్షపాత ముసుగులో ఆంధ్రజ్యోతి,ఈనాడు వంటి పత్రికలు చేస్తున్నది పార్టీ జర్నలిజమా? లేక ప్రజా జర్నలిజమా? చంద్రబాబు గారు సెలవియ్యాలి? ఈ మీడియాలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం లేదా? ఈ ప్రశ్నకు కూడా చంద్రబాబు సమాధానం చెప్పాలి.**

ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణలో రేవంత్ రెడ్డి భిన్నమైన పార్టీలకు సీఎంలుగా ఉన్నారు.ఒకరకంగా చెప్పాలంటే ఏపీలో బీజేపీ కూటమి అధికారంలో ఉండగా తెలంగాణలో బీజేపీకి బద్ధ శత్రు రాజకీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. గమ్మత్తుగా ఈ రెండు భిన్న పార్టీల నేతృత్వంలోని ప్రభుత్వాలకు ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ దప్పుకొడుతుండటం విశేషం.బాబు పాలన అదుర్స్..రేవంత్ ప్రభుత్వం అద్భుతం అనేవిధంగా ఆయన జర్నలిజం కొత్తపుంతలు తొక్కుతోంది.ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే మీడియాది ఏ పక్షం అంటే మాది ప్రజా పక్షం అని చెప్పుకుంటారు.లేదంటే మాది ప్రతిపక్షం అంటారు.కానీ వేమూరి రాధాకృష్ణ మాత్రం మాది ప్రభుత్వ పక్షం అంటారు.అటు ఏపీలో..ఇటు తెలంగాణలో ప్రభుత్వాలకు కొమ్ముకాయడంలోనే ఆయన జర్నలిజం తెల్లారిపోతోందనే విమర్శలు ఉన్నాయి.ఎన్ని విమర్శలున్నా వేమూరి రాధాకృష్ణ మాత్రం పట్టించుకోరు.ఆయనలో ఉన్న అభిమానాన్ని చాటుకుంటూనే ఉంటారు.అయితే ఏపీలో చంద్రబాబు నాయుడు మీదనే కాకుండా సహజంగా తెలుగుదేశం పార్టీ మీద వేమూరికి అభిమానం ఉంటుంది.కానీ తెలంగాణలో మాత్రం సీఎం రేవంత్ రెడ్డి మీద మాత్రమే రాధాకృష్ణకు అభిమానం ఉంటుంది.రేవంత్ పాలన బాగుంది మాత్రమే అంటున్నారు కానీ రేవంత్ లేని కాంగ్రెస్ పాలన బాగున్నదని వేమూరి రాధాకృష్ణ అనరు.ఎందుకంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఏపీ సీఎం చంద్రబాబు మనిషిగానే వేమూరి ఇంకా ఓ వర్గం మీడియా గుర్తిస్తోంది.. అభిమానిస్తోంది. అంటే ఇక్కడ కేవలం రేవంత్ రెడ్డి మీద అభిమానం మాత్రమే..కాంగ్రెస్ పార్టీ మీద కాదనేది గమనించాల్సిన అంశం.తమ పాత్ర ప్రతిపక్ష పాత్ర లేదా ప్రజాపక్ష పాత్ర అనే అంశం నుంచి పక్కక తప్పుకుని నిత్యం ప్రతిపక్షాలు, పత్రిపక్ష నేతల మీదనే విషం కక్కే గొప్ప జర్నలిజం వేమూరి రాధాకృష్ణలో చూడొచ్చు.ప్రతీ వారం ఆయన తన మీడియాలో రాసుకునే కొత్త పలుకు శీర్షిక చదివే వారికి అర్థం అవుతుంది ఈ విషయం.నేడు కూడా ఆయన కొత్త పలుకులో ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మీదనే ఆయన సిరా అంతా ఖర్చు చేశారు. మతం చిక్కుల్లో జగన్ అని..జగన్‌కి దాతృత్వం లేదని...ఆయనకు లేని గుణాలను ఆ పార్టీ నేతలు జగన్‌కి ఆపాదిస్తున్నారని ఏదో తన అక్కసునంతా వేమూరి వెళ్ళగక్కారు.ఇదంతా బాగానే ఉంది..మరి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి అంత ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఆయన ఏం చేసి ఇంత సంపాదించారు? రెండు ఎకరాలు ఉన్న బాబుకు ఇన్ని వేల కోట్ల రూపాయలు ఎక్కడ నుంచి వచ్చాయి? అని వేమూరి ఒక్కరోజైనా రాసి ఉంటే ఆయన రాతలకు విశ్వసనీయత ఉండేది.ఇదిలా ఉండగా.. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ 11వ ప్లీనరీ సమావేశాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కేవలం కమ్యూనిస్ట్ పార్టీలే తమ సిద్ధాంతాలను ప్రచారం చేసుకోవడానికి సొంత పత్రి కలను కలిగిఉండేవి. కానీ.. నేడు రాజకీయ నాయకులే స్వయంగా మీడియా సంస్థలను నడుపుతున్నారు. ఇది ప్రజా స్వామ్యానికి చాలా ప్రమాదకరమైన ధోరణి. వృత్తిపరమైన మీడియా, రాజకీయ పార్టీల యాజమాన్యంలోని మీడియాల మధ్య స్పష్టమైన తేడా ఉండాలని నేను కోరుకుంటున్నాను' అని చంద్రబాబు పేర్కొన్నారు. నేటి కాలంలో సోషల్ మీడియా ఓ పెద్ద సవాలుగా మారిందని సీఎం అన్నారు. కొందరు వ్యక్తులు కేవలం అసభ్యకరమైన కంటెంట్‌ను ప్రచారం చేయడానికి, ఇతరుల వ్యక్తిత్వ హననం చేయడానికే సామాజిక మాధ్యమాలను వాడుతున్నారని మండిపడ్డారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజలను గంద రగోళానికి గురిచేస్తున్నారు. ఇది దేశానికి చాలా ప్రమాదకరం. దీనిని ఎలా నియంత్రించాలో, ప్రజలను ఎలా చైతన్యపరచాలో మనమందరం ఆలోచించాలన్నారు.బాబుగారి నోటి వెంట వచ్చిన ఈ నీతి వాఖ్యాలు నిజంగా అద్భుతం.కాకపోతే మీడియాలు నేరుగా ఓ పార్టీనో,రాజకీయ నేతనో నిర్వహిస్తే ప్రమాదం లేదు.ఎందుకంటే ఆ పార్టీ ఆధ్వర్యంలో నడిచే మీడియాలు ఇష్టమున్నవారు చదవుతారు.. లేదంటే వదిలేస్తారు.అయితే నిష్పక్షపాతం అనే ముసుగువేసుకుని పార్టీ కార్యకర్తల్లా చెలరేగిపోతున్న మీడియాలతోనే ప్రమాదం. నిష్పకక్షపాత ముసుగులో నేడు కొన్ని మీడియాలు చేస్తున్న ఆరాచకాలు బాబుగారి తెలియవా? ఇలాంటి మీడియాలకు పరోక్షంగా అన్నిరకాల సాయాలు చేస్తున్నదెవరో ఈ రాజకీయ ఉద్దండ నేతకు తెలియకపోవడం విచారకరం.తమకు నిత్యం బాకా ఊదే టీవీ5 అనే మీడియా అధిపతికి టీటీడీ బోర్డు ఛైర్మెన్ వంటి కీలక పదవి ఇచ్చింది ఎవరో మరి చంద్రబాబుకు తెలియకపోవడం విడ్డూరం. టీవీ5 అధిపతికన్నా గొప్ప జర్నలిస్టు సంస్థ లేదని ఆయనకు ఈ పదవి కట్టబెట్టారా? లేక ఆయన తెలుగుదేశంకు కొమ్ముకాస్తున్నాడని ఆ పదవి ఇచ్చారా? బాబుగారే చెప్పాలి. ఇక నిష్పక్షపాత ముసుగులో ఆంధ్రజ్యోతి,ఈనాడు వంటి పత్రికలు చేస్తున్నది పార్టీ జర్నలిజమా? లేక ప్రజా జర్నలిజమా? చంద్రబాబు గారు సెలవియ్యాలి? ఈ మీడియాలతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం లేదా? ఈ ప్రశ్నకు కూడా చంద్రబాబు సమాధానం చెప్పాలి.పార్టీ మీడియాలు తమ పార్టీ అధినేత ఫొటో వేసుకుని మీడియాలను నిర్వహిస్తున్నాయి. ఇక్కడ ఎలాంటి ముసుగు లేదు.నచ్చినవారు ఆయా మీడియాలను చూస్తారు లేదంటే వదిలేస్తారు.ఇక్కడ వచ్చిన ప్రమాదం ఏమీ లేదు.అయితే తాము నిజాయితీ,నిష్పక్షపాతం అంటూ ఓ ముసుగు వేసుకుని నిత్యం పార్టీల కొమ్ముకాసే మీడియాలే సమాజానికి పట్టిన చీడ.నిష్పక్షపాత ముసుగులో ప్రజాభిప్రాయాన్ని మార్చడానికి యత్నించే మీడియాల ఆగడాలు మితిమీరిపోతున్నాయి.ఒకప్పుడు చెప్పులు కూడా లేని ఈ మీడియాల యజమానులకు నేడు వేల కోట్ల సామ్రాజ్యాలని ఎలా ఏర్పాటు చేయగలిగారో వీరికి ఏ రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచాయో అందరికీ తెల్సిందే. కాకపోతే ఈ మీడియాలను ఇంకా ప్రజలు గుర్తించలేదని ఇవి నిష్పక్షపాత మీడియాలని వీటితో ప్రజాస్వామ్యం మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్థిల్లితోందని చంద్రబాబు గారు అనుకోవడమే విడ్డూరం.ఏపీలో, తెలంగాణలో అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న మీడియాల్లో ఏవి పార్టీ మీడియాలు?ఏవి జర్నలిజం ముసుగేసుకున్నవి అని లెక్కతేల్చితే పార్టీ మీడియాలను వేళ్లమీద లెక్కించొచ్చు.ఇక పాత్రికేయ ముసుగేసుకుని మీడియా కార్యాలయాలను పార్టీ కార్యాలయాలుగా మార్చిన మీడియాల లిస్ట్ అంతా చంద్రబాబు గుప్పిట్లోనే ఉందనేది జగమెరిగిన సత్యం.మరి ఇలాంటి మీడియాలతో సమాజానికి ఏం మేలో బాబుగారే చెప్పాలి. ఇదిలా ఉంటే చంద్రబాబు మరో అంశం మీద ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టులు పెడుతున్నారని ఇది చాలా ప్రమాదకరం అని దీన్ని ఎలా అరికట్టాలో తెలియడం లేదని బాబు గారు తెగ ఆవేదన వ్యక్తం చేశారు.అయితే రాజకీయాల్లో సోషల్‌మీడియాతో ఎంత అసభ్యకర పోస్టులను పెట్టాలో తెలుగుదేశం సోషల్ మీడియా వింగ్‌ని చూస్తే తెల్సిపోతుంది.అంతెందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కూడా విజయవాడ కేంద్రంగా సోషల్ మీడియా వింగ్‌ని ఏర్పాటు చేసి తెలంగాణలో తనకు పోటీదారులుగా ఉన్న నిఖార్సయిన కాంగ్రెస్ సీనియర్ నేతలకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టి వారి ప్రతిష్ఠను ప్రజల్లో పలచన చేసే కార్యక్రమానికి ఊతమిచ్చింది ఎవరో చంద్రబాబుకు తెలియకపోవడం విచారకరం.తమకు నచ్చని నేతల బతుకును నడి వీధుల్లోకి ఈడ్చుతున్న రాజకీయం ఏపీలో ఉన్నట్లుగా దేశంలో ఎక్కడా ఉండదు.ఈ కోవలో ఏపీలో అన్ని పార్టీలది అదే దారి.మరి తమ వైపు నుంచి చంద్రబాబు నాయుడు ఎందుకు చొరవ తీసుకోవడం లేదు.తమ సోషల్ మీడియా టీంలని ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారు. బయట వేదికల మీద నీతులు,సూక్తులు చెప్పడం తేలిక.అయితే గమ్మత్తుగా చంద్రబాబు చెప్పే సిద్ధాంతాలు,నీతులు ఆయనకు మాత్రం వర్తించవు.ఇప్పుడు జర్నలిజంలో కూడా వేమూరి రాధాకృష్ణ అనేక నీతులు, సూక్తులు చెబుతుంటారు.కానీ ఇవేవీ ఆయనకు వర్తించవు.జర్నలిజంలో ఇంత పెట్టుబడులు తమకు ఎక్కడివి? తమ పత్రిక లాభాల్లో ఉందా? నష్టాల్లో ఉందా? ఉంటే ఎంత లాభం? ఎంత నష్టం? పత్రికలు నడిపితే వేలకోట్ల రూపాయల లాభం వస్తుందా? ఆంధ్రజ్యోతి పత్రికను కొనుగోలు చేసినప్పుడు ఎంత పెట్టుబడి పెట్టారు? పెట్టుబడులు పెట్టింది ఎవరు? తెర ముందు ఉన్నది..తెర వెనక ఉన్నది ఎవరు ? అనే ప్రశ్నలకు వేమూరి రాధాకృష్ణ సమాధనం చెప్పరు కానీ ప్రతీ వారం ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఉండే నేతలకు నీతులు చెబుతుంటారు? గమ్మత్తుగా చంద్రబాబు నాయుడు, వేమూరి రాధాకృష్ణకు ఈ విషయంలో దగ్గర పోలికలుంటాయి.తాము ఆచరించని విషయాలనే ఇతరులకు బోధిస్తుంటారు? వీలుదొరికినప్పుడల్లా రాజకీయాల్లో నీతి,నిజాయితీ,విశ్వసనీయత అంటూ బాబు పాఠాలు చెబుతుంటారు.ఇక దమ్మున్న జర్నలిజం..నిజాయితీ,నిష్పక్షపాత పాత్రికేయం అంటూ వేమూరి నీతి సూక్తులు చెబుతుంటారు.ఇవి ఇతరులకు చెప్పడానికే కానీ తాము ఆచరించడానికి కాదని ఈ ఇరువురు ఎప్పటికప్పుడు నిరూపించుకుంటూనే ఉంటారు.మరి ఇప్పుడు చంద్రబాబు చెబుతున్నట్లుగా పార్టీ మీడియాలతో ప్రమాదమా? జర్నలిజం ముసుగేసుకుని నిష్పక్షపాతం అంటూ జనాలని మోసం చేస్తున్న మీడియాలతో ప్రమాదమా? ఈ విషయంపై నిజంగా చర్చ జరగాల్సిందే.అయితే పార్టీ మీడియాలని,ప్రజల మీడియాలని తేలిగ్గానే గుర్తించొచ్చు.పార్టీ మీడియాల్లో తమ పార్టీల గోల,తమ కార్యక్రమాలు,ప్రత్యర్థిపార్టీలపై విమర్శలే పతాక శీర్షిలవుతాయి.వీటిని గుర్తించడం తేలికే.ఎందుకంటే ఆయా పార్టీలు తమ ఆధ్వర్యంలో పత్రికలను నడుపుతున్నాయి.ఇక ప్రజా మీడియాల్లో ప్రజాసమస్యలే పతాక శీర్షికలవుతాయి.ఇలాంటి మీడియాలను గుర్తించడం కష్టమే.ఎందుకంటే ఇలాంటి మీడియాలు ఒక్క శాతం కూడా ప్రస్తుతం లేవనే చెప్పాలి.ఇక అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతూ నిష్పక్షపాత ముసుగేసుకుని నడుస్తున్న పత్రికలు,మీడియాలను సామాన్య ప్రజలు గుర్తించగలరా? మీడియాల రాతలను,ప్రసారాలను సునిశితంగా గమనించే పాఠకులు,వీక్షకులకు ఇలాంటి మీడియాల వైఖరి ఏంటనేది గుర్తించగలరు.కానీ సామాన్య పాఠకులు,ప్రజలు ముసుగు మీడియాలను గుర్తించలేరు.ఇలాంటి మీడియాలను పెంచిపోషిస్తూ తాము విజనరీ అంటూ తమకుత తామే గొప్పగా కీర్తించుకుంటూ తన మనవడు దేవాన్ష్‌ని కూడా ఇప్పటినుంచే అహెూ..ఒహెూ అంటూ తమ వంశం గొప్పదనే భావన ప్రజల్లోకి చొప్పించే వ్యూహం..నిష్పక్షపాతంగా ఉండే పాత్రికేయాన్ని తమ ఇంట కట్టేసుకునే విద్య బాబు కన్నా దేశరాజకీయాల్లో మరొకరికి లేదంటే అతిశయోక్తి కాదు.మీడిమా మద్దతుతో రాజకీయాల్లో నెట్టుకొస్తున్న నేత ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమే అని అభిప్రాయం ఉంది. జర్నలిజంలో నీతి, నిజాయితీ, నిష్పక్షపాతం, ప్రజాస్వామ్యం అని జర్నలిస్టులకు నేడు చంద్రబాబు వేదికల మీద పాఠాలు చెబుతుండటం మంచి పరిణామమే కావచ్చు.కానీ తనకు కొమ్ముకాస్తున్న జర్నలిజం ఏరకమైన జర్నలిజమో కూడా బాబుగారు సెలవిస్తే బాగుంటుంది.

......................................

మానసాని కృష్ణారెడ్డి
9618616110

JOURNALISTS SANKSHEMA SANGAM
JSS
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ హక్కుల కోసం....
వాళ్ళ ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం|| 9618616110